ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

మేనల్లుళ్లు.. అటు ఇటు



డిప్యూటీ సీఎం అవినీతిపరుడని ఒకరు..
మంచోడని మరొకరు
వైరల్ అవుతున్న ఇద్దరి వీడియోలు
జ్ఞానేంద్రరెడ్డిని నారాయణస్వామి కలవడంతో మొదలైన చర్చ

డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి అనుకూలంగా ఒకరు.. వ్యతిరేకంగా మరొకరు. ఇలా ఇద్దరు మేనల్లుళ్లు సోషల్ మీడియాలో చేసిన పోస్టింగులు వైరల్ అయ్యాయి. ఎన్‌ఆర్‌ఐ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డితో నారాయణస్వామి మాట్లాడిన నేపథ్యంలో వీరిద్దరూ భిన్నంగా స్పందించారు. వైసీపీలోనూ రెండు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎన్‌ఆర్‌ఐ సలహాదారుడు జ్ఞానేంద్రరెడ్డి మధ్య ఇన్నాళ్లు పచ్చగడ్డి వేస్తే భగ్గు మనేది. నారాయణస్వామికి టిక్కెట్ వద్దని జ్ఞానేంద్రరెడ్డి గట్టిగా ప్రయత్నించారనేది బహిరంగ రహస్యం. ఫలితంగా పార్టీ అధిష్ఠానం కూడా నారాయణస్వామిని వచ్చే ఎన్నికల్లో చిత్తూరు ఎంపీగా పోటీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో బుధవారం తిరుపతికి వచ్చిన సీఎం జగన్‌కు స్వాగతం పలికేందుకు రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లగా అక్కడ నారాయణస్వామి, జ్ఞానేంద్రరెడ్డితో కలిశారు. వీరిద్దరూ కాసేపు పక్కగా వెళ్లి మాట్లాడుకున్నారు. ఏళ్లుగా వ్యతిరేక వర్గంగా పనిచేసి, చివరికి టికెట్ రాకుండా చేసిన వ్యక్తితో నారాయణస్వామి మాట్లాడటంపై ఆయన వర్గం అసంతృప్తితో ఉంది. ఈ ఇద్దరు మాట్లాడుకోవడంతో ఇరునాయకుల అనుచరులూ అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.గతంలో జ్ఞానేంద్రరెడ్డిని కలిసిన వారిని నారాయణస్వామి ఇబ్బంది పెట్టడం.. నారాయణస్వామి మనుషులను జ్ఞానేంద్రరెడ్డి దూరం పెట్టడం తెలిసిందే. ఇన్నాళ్లూ మీకోసం మేమంతా దూరమై ఇబ్బంది పడితే, ఇప్పుడు మీరు మీరు కలుసుకుంటారా అని చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలోనే నారాయణస్వామి మేనల్లుళ్లు రమేష్, సుబ్రమణ్యం వీడియోలు విడుదల చేశారు. జ్ఞానేంద్రరెడ్డిని కలవడాన్ని ఖండిస్తూ, అనేక ఆరోపణలు చేస్తూ తొలుత రమేష్ వీడియో విడుదల చేయగా... ఈ వ్యాఖ్యల్ని ఖండిస్తూ అతడి అన్న మరో వీడియోను విడుదల చేశారు. ఈ రెండూ గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

మా తమ్ముడు చెప్పుడు మాటలు విన్నాడు

మా తమ్ముడు నా మాట కాదని వీడియో విడుదల చేయడం నాకు బాధేసింది. తండ్రిలాంటి మా మేనమామతో పాతికేళ్లు కూడా ఉండి ఆయన కూడు తిని బతికాను. సత్యవేడు శ్రీసిటీ ఏర్పాటు సమయంలోనూ ఆయనతోనే ఉన్నా. ఆయన ఏ రోజూ రూపాయి లంచం తీసుకోలేదు. మా తమ్ముడు ఎవరి మాటో విని తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. కుటుంబంలో చిన్నపాటి పొరపొచ్చాలతో మామతో ఏడాది పాటు దూరంగా ఉన్న మాట నిజమే. దీన్ని స్వార్థ రాజకీయ నాయకులు అలుసుగా తీసుకున్నారు. మా తమ్ముడు సహా కుటుంబ సభ్యులమంతా మామతోనే ఉంటాం. మామతో కలిసి పనిచేస్తాం. ఆరు మండలాల్లోనూ మంచి మెజార్టీతో గెలిపించుకుంటాం.

- సుబ్రమణ్యం, నారాయణస్వామి మేనల్లుడు, మాజీ పీఏ

జ్ఞానేంద్రరెడ్డిని ఎలా కలుస్తారు?

నేను, మా అన్న జ్ఞానేంద్రరెడ్డిని కలిశామని మమ్మల్ని మా మామ నారాయణస్వామి ఇబ్బంది పెట్టారు. ఇలా ఆయనతో ఎవరు మాట్లాడినా వారిపై కేసులు పెట్టించారు. అలాంటిది ఆయన ఈ రోజు జ్ఞానేంద్రరెడ్డిని ఎలా కలుసుకున్నారో అర్థం కావడం లేదు. టికెట్ రాకుండా జ్ఞానేంద్రరెడ్డి అనేకరకాల ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. మా మామను నమ్మొద్దు. ఆయన ఎంత అవినీతిపరుడో తెలుస్తుంది. ఎవరి కాళ్లయినా పట్టుకుని పదవులు పొందే రకం. జీవితంలో రూ.వంద ఖర్చు పెట్టి ఒక బ్యానర్ కట్టలేదు. కాంగ్రెస్‌లో మూడుసార్లు టికెట్ తెచ్చుకున్న వ్యక్తి ఆ పార్టీకి మోసం చేసి జగన్ దగ్గరకు వచ్చారు. చర్మం ఒలిచి చెప్పులు కుట్టిస్తా.. ఆయన ఆదేశిస్తే ఎక్కడైనా దూకుతా అని పలుమార్లు జగన్‌తో చెప్పిన వ్యక్తి. ఇప్పుడు ఎంపీ సీటిస్తే ఎందుకు సంతోషపడడం లేదు. పదవి ఇస్తే జగనన్న మంచోడు. లేకుంటే ఈయన దృష్టిలో చెడ్డోడు. మా మామకు టికెట్ ఇస్తే నేను మా అన్న సుబ్రమణ్యం ఇండిపెండెంట్‌గా నిలబడేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. పార్టీ కోసం ఏళ్లుగా కష్టపడ్డాం. మా అన్నను కూడా పార్టీ దృష్టిలో పెట్టుకుని టికెట్ ఇస్తే గెలిపిస్తాం. డిప్యూటీ సీఎంకు మళ్లీ టికెట్ ఇస్తే తప్పకుండా ఓడిపోతారు. మేమంతా ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తాం.

- రమేష్, నారాయణస్వామి మేనల్లుడు

టీటీడీ పరిధిలోకి రాజనాలబండ

సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ ఆలయాన్ని గురువారం టీటీడీ విలీనం చేసుకుంది. రాజనాలబండ ఆలయాన్ని టీటీడీలో విలీనం చేయటానికి 2019లో రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందని దేవదాయ శాఖ ఏసీ ఏకాంబరం తెలిపారు. ఈక్రమంలో దేవదాయ శాఖ అధికారులు, తహసీల్దార్ లలితాంజలితో కలిసి ఆలయ అధికారులు, అర్చకుల నుంచి ఆలయ రికార్డులు, తాళాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇక నుంచి రాజనాలబండ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి అధీనంలో నిత్య పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ డీఈవో శాంతి, జ్యువెలరీ ఏఈవో మణి, దేవదాయశాఖ అధికారులు వెంకటరమణ, శివమణి, అర్చకుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

- చౌడేపల్లె



ఆలయ తాళాలు అందిస్తున్న ఏసీ ఏకాంబరం

ఏఆర్ ఏఎస్పీకి ఉత్తమ సేవా పతకం

- మరో నలుగురికి సేవా పతకాలు



ఏఎస్పీ నాగేశ్వరరావు

చిత్తూరు, జనవరి 25: పోలీసు శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఐదుగురికి సేవా పురస్కారాలు లభించాయి. ఈ మేరకు ఎస్పీ రిషాంత్‌రెడ్డి గురువారం రాత్రి మెమో విడుదల చేశారు. అడిషనల్ ఎస్పీగా(ఏఆర్) విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావు ఉత్తమ సేవా పతకానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. అలాగే ఏఆర్‌లో ఉన్న డీఎస్పీ మురళీధర్, పుంగనూరు అర్బన్ ఏఎస్ఐ సత్యనారాయణ, చిత్తూరు ఎస్పీలో ఉన్న సురేష్‌బాబు, చిత్తూరు ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న మధుకుమార్ సేవా పతకానికి ఎంపికయ్యారని తెలిపారు.

ఆ గ్రామాలంతా జవానులే

దేశ రక్షణలో ఆర్మీ జవాన్లు ఉన్నారంటే మొదట గుర్తుకొచ్చేది గుడిపాల మండలంలోని బసవాపల్లి, కుప్పిగానిపల్లె, 197 రామాపురం గ్రామాలు. ఈ గ్రామాల్లో ఒక్కో కుటుంబంలోని ఇద్దరు ముగ్గురు దేశసేవలో తరిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలు కూడా ఉన్నాయి. బసవాపల్లి గ్రామంలో ఒకట్రెండు కుటుంబాలు మినహా మిగిలిన కుటుంబాలన్నీ ఆర్మీ సేవలో ఉండటం విశేషం. దేశం కోసం ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైనా.. గర్వంగానూ ఉంటుందని జవాన్ల కుటుంబీకులు, ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

- గుడిపాల



బసవాపల్లిలోని ఆర్మీ కుటుంబ సభ్యులు

గణతంత్ర వేడుకలకు సిద్ధం

- 155 మంది ఉద్యోగులకు నేడు అవార్డుల ప్రదానం





చిత్తూరు కలెక్టరేట్, జనవరి 25: గణతంత్ర దిన వేడుకలకు చిత్తూరులోని పోలీసు పరేడ్ మైదానం సిద్ధమైంది. రంగవల్లులతో తీర్చిదిద్దారు. హాజరయ్యే ప్రత్యేక అతిథులు, అవార్డుగ్రహీతలు, మహిళలు, ప్రజల కోసం వేర్వేరుగా ఏర్పాట్లు చేశారు. గురువారం కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ రిషాంత్ రెడ్డితో కలసి ట్రయల్ రన్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9.05 గంటలకు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. జిల్లా ప్రగతిని వివరిస్తారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 155 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరిస్తారు. పరేడ్ మైదానంలో 10 శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి లబ్ధిదారులకు ఆస్తులు పంపిణీ చేస్తారు.

..అని ప్రతిజ్ఞ చేస్తున్నాం



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

'ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం..' అంటూ జిల్లా వ్యాప్తంగా గురువారం ఓటు ప్రతిజ్ఞ చేశారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందరిచేత కలెక్టరు షన్మోహన్ ప్రతిజ్ఞ చేయించారు. కుటుంబ సభ్యులూ ఓటు వినియోగించుకునేలా యువతీ యువకులు అవగాహన కల్పించాలని సందేశమిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి ఐ.కరుణకుమార్ సూచించారు. ఓటుహక్కుకు భంగం కలిగితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చన్నారు. జిల్లా ఎన్నికల ప్రచార కార్యకర్త తులసి రెడ్డి, జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుల్జార్ ప్రసంగించారు. సీనియర్ సిటిజన్లు కె.నారాయణస్వామి, జెజె విలియమ్స్, కె.ఎస్.శంకర్‌రావు, కె.ఎస్.సుమిత్ర బాయి, హయాత్‌ను సన్మానించారు. కొత్త యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. డీఆర్డీఏ పీడీ తులసి, మున్సిపల్ కమిషనర్ అరుణ, ఎన్‌వైకే అధికారి ప్రదీప్, ఆర్డీవో చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా అంతటా విద్యార్థులతో ర్యాలీలు.. మానవహారాలు ఏర్పాటు చేసి ఓటు ప్రతిజ్ఞ చేయించారు.

- చిత్తూరు కలెక్టరేట్

రాష్ట్రస్థాయి ఉత్తమ బీఎల్వో మహేష్

పులిచెర్ల మండలం దిగువపోకల వారిపల్లి పంచాయతీలో 227 పోలింగ్ స్టేషన్ బీఎల్వో మహేష్ రాష్ట్ర స్థాయి ఉత్తమ బీఎల్వోగా గురువారం విజయవాడలో గవర్నర్ అబ్దుల్‌నజీర్ నుంచి పురస్కారం అందుకున్నారు. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఈయన బీఎల్ఓగా ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర అంశాలపై ప్రతిభ చూపడంతో ఈ పురస్కారానికి ఎంపికైనట్లు తహశీల్దారు శేషగిరిరావు తెలిపారు. పురస్కారం కింద ప్రశంసాపత్రం, జ్ఞాపిక, రూ.10 వేల నగదు బహుమతి అందుకున్నారు. ఈయన్ను సర్పంచి పోకల ఉమాదేవి, ఎంపీటీసీ చంద్ర, పంచాయతీ, మండల అధికారులు అభినందించారు.

- కల్లూరు



గవర్నరు నుంచి పురస్కారం అందుకుంటున్న మహేష్

'ఆడుదాం ఆంధ్ర'లో కొట్లాట

పూతలపట్టు, జనవరి 25: ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా క్రికెట్ ఆడుతున్న యువకులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. పూతలపట్టు మండలం పోలవరం పంచాయతీ చింతమాకులపల్లి వద్దనున్న క్రీడామైదానంలో గురువారం యాదమరి, బంగారుపాళ్యం జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. యాదమరి జట్టు బ్యాటింగ్ చేస్తుండగా.. వికెట్ పడింది. కానీ అంపైర్ నో బాల్‌గా ప్రకటించారు. దీంతో నోబాల్ అని ఎలా ప్రకటిస్తారంటూ బంగారుపాళ్యం జట్టు సభ్యులు నిలదీశారు. యాదమరి జట్టు క్రికెటర్లు అంపైర్‌కు మద్దతుగా నిలిచారు. ఈ వాదన తీవ్రమై రెండు జట్ల సభ్యులు ఒకరిపైఒకరు చేతులతో దాడి చేసుకున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని క్రీడాకారులకు సర్దిచెప్పారు. అయినప్పటికీ బంగారుపాళ్యం జట్టు క్రికెట్ ఆడకుండానే ఇంటికి వెళ్లిపోవడంతో యాదమరి జట్టును విజేతగా ప్రకటించారు.



- అల్లర్లు జరిగేలా రెచ్చగొట్టారంటూ

రామచంద్రయాదవ్‌పై మరో కేసు

- మరో 24 మందిపైనా..
- పెద్దఉప్పరపల్లెలో పర్యటన నేపథ్యంలో వీఆర్వో ఫిర్యాదు

పుంగనూరు, జనవరి 25: వైసీపీ నాయకులను తరిమికొట్టాలంటూ రెండు వర్గాల మధ్య గొడవ పెట్టి అల్లర్లు జరిగేలా రెచ్చగొట్టారన్నో వీఆర్వో ఫిర్యాదుపై బీసీవై పార్టీ అధ్యక్షుడు బి.రామచంద్రయాదవ్‌తో పాటు 25మందిపై సోమల ఎస్ఐ సి.వెంకటనరసింహులు గురువారం కేసు నమోదు చేశారు. సోమల మండలం పెద్దఉప్పరపల్లెలో సంక్రాంతి జల్లికట్టుకు అనుమతిలేదని, గ్రామానికి రామచంద్రయాదవ్ వస్తే శాంతిభద్రతల సమస్య ఉంటుందని పోలీసులు అడ్డుకోగా ప్రజలు ఎదురుతిరగడం, చివరకు పశువుల పండుగను ఆపేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 22వ తేది రాత్రి పెద్దఉప్పరపల్లెలో రామచంద్రయాదవ్ పర్యటించి ప్రజలతో మాట్లాడారు. దీనిపై గురువారం పెద్దఉప్పరపల్లె వీఆర్వో అమిటి శ్రీరాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 'రామచంద్రయాదవ్ ఎనిమిది కార్లలో అనుచరులతో కలిసి గ్రామంలోకి వచ్చారు. మీటింగ్, ర్యాలీకి ప్రభుత్వ అనుమతులు లేకుండా వచ్చారు. జల్లికట్టుకు ఏ పొరంబోకుల అనుమతి అవసరంలేదని, పుంగనూరు నియోజకవర్గం నుంచి వైసీపీ వారిని లేకుండా చేస్తానని, గ్రామం నుంచి వారిని తరిమికొట్టండని, తాను అండగా ఉంటానని రెచ్చగొట్టారు. ఇలా అల్లర్లు జరిగేలా ప్రజలను ప్రేరేపించారు. జల్లికట్టుతో ప్రజల ప్రాణాలకు హాని ఉందని తెలిసీ వారిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు' అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు రామచంద్రయాదవ్‌తో పాటు పెద్దఉప్పరపల్లెకు చెందిన బీసీవై పార్టీ నాయకులు గణేశ్, కృష్ణప్ప, సుధ, విష్ణు, రాజేశ్, సాంబయ్య, భాస్కర్, చిట్టిబాబు, వెంకటాచలపతి, రమేశ్‌బాబు, రాజేశ్, నూర్, జావీద్, నదీం, నరసింహులు, వేణుగోపాల్,కృష్ణ, చిట్టి, శంకర్, భరత్, మహంతిపై ఎస్ఐ వెంకటనరసింహులు కేసు నమోదు చేశారు. కాగా, 22వ తేది యాదవ్ గ్రామంలో పర్యటిస్తే.. 25వ తేది వీఆర్వో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ DBS

రీజినల్ రికవరీ హెడ్, SAM- కార్యాలయం :
నం.460/2, పిటికె టవర్స్, 8వ బి మెయిన్, జయానగర్
4వ బ్లాక్, బెంగళూరు-560011.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] ... నం.219/11, ... బెంగళూరు- 560080, మరియు నం.14, ... బెంగళూరు- 560025, ... నం.ఎ-104, ... బెంగళూరు- 560003, ... నం.156, ట్రంక్ రోడ్, పూనమల్లి, తిరువల్లూరు జిల్లా, చెన్నై-600056, తమిళనాడు, ... నం.46, ... మన్నార్‌గుడి- 614001, తిరువాయూర్ జిల్లా, తమిళనాడు, మరియు : 158/7, ... చెన్నై- 600003. ... 156, మన్నార్‌గుడి- 614001, తిరువాయూర్ జిల్లా, తమిళనాడు వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ డీబీఎస్ బ్యాంక్ లిమిటెడ్, సిటీ మార్కెట్ బ్రాంచ్, బెంగళూరు వారికి రావలసిన బకాయి మొత్తాలు 31 డిసెంబర్ 2023 నాటికి రూ.13,72,38,131.87 (...) మరియు 01 జనవరి 2024 నుండి వడ్డీ మరియు వర్తించు ఛార్జీలను రాబట్టుకొనుటకు [illegible]

ఇ-వేలం తేది	05 మార్చి 2024న మ.12.00 గం. నుండి మ.1.00 గం.వరకు
బయానా కొరకు ఆఖరి తేది, సమయం & ప్రదేశం	04, మార్చి, 2024న మ.3.00 గం.లోగా. డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్, రీజనల్ రికవరీ హెడ్, ఎస్ఎఎం- కార్యాలయం, నం.460/2, పిటికె కాంప్లెక్స్, 8వ బి మెయిన్, జయానగర్, 4వ బ్లాక్, బెంగళూరు-560011, 8106566658 / 7387072130.
రిజర్వు ధర	రూ.6,06,78,000.00 (రూపాయలు ఆరు కోట్ల ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేలు మాత్రమే)
బయానా	రూ. 60,67,800.00 (రూపాయలు అరవై లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందలు మాత్రమే)

స్థిరాస్తి వివరణ: శ్రీ ఎస్. జయకుమార్ తండ్రి శ్రీ ఎస్ నేమించంద్ పేరున కలిగిన, పిచ్చటూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లాలోని మొత్తం 3 ఎకరాల 47 సెంట్లు (మొత్తం ఎకరాలు 8.70 సెంట్లు) విస్తీర్ణంతో మెట్ట సర్వే నం. 165/2బి4 మరియు 3 ఎకరాల 21 సెంట్లు విస్తీర్ణంతో, మెట్ట సర్వే నం. 165/2బి2, విస్తీర్ణం 4 సెంట్లతో, మెట్ట సర్వే నం.165/2బి1, 1 ఎకరా 98 సెంట్ల విస్తీర్ణంతో, మెట్ట సర్వే నం.114/1బి లో ఉన్నట్టి, మహారాజపురం గ్రామం, విజయాపురం మండలం నం.47, చిత్తూరు జిల్లా వద్ద గల భూమి ఆస్తి యావత్తు.

4 సెంట్లతో, మెట్ట సర్వే నం.165/2బి1, 1 ఎకరా 22 సెంట్ల విస్తీర్ణంతో, మెట్ట సర్వే నం.114/1బి లో ఉన్నట్టి సరిహద్దులు: తూర్పు: రేణుక టెక్స్‌టైల్ ప్రాసెసర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, పశ్చిమం: మహారాజపురం రోడ్, ఉత్తరం: శ్రీ వీరరాఘవులుకు చెందిన భూములు, దక్షిణం: రేణుక టెక్స్‌టైల్ ప్రాసెసర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, [illegible]

... పోరంబోకు, పశ్చిమం: శ్రీమతి వి.రాజేశ్వరికి చెందిన భూమి, ఉత్తరం: రేణుకా టెక్స్‌టైల్ ప్రాసెసర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: విక్రేతకు చెందిన భూమి మరియు తిరుత్తణి చెన్నై ట్రంక్ రోడ్డు.

మరింత సవివర నియమ నిబంధనల కొరకు:
1) దయచేసి ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు: https://bankauctions.in
2) దయచేసి మా బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించగలరు: http://go.dbs.com/corp/importantannouncements

తేది: 25 జనవరి 2024
ప్రదేశం: బెంగళూరు.

అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్
DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) మెసర్స్ వరుణ్ సూపర్ మార్కెట్, నం.28, ... నగర్, అరక్కోణం-631001, నం.2) శ్రీమతి గీతాలక్ష్మి భర్త పి.నివాస్, నం.6/30, అమ్మన్ కోయిల్ స్ట్రీట్, అరక్కోణం- 631 004, నం.3) శ్రీ నివాస్ పద్మనాభన్, తండ్రి పద్మనాభన్, నం.130, అమ్మన్ కోవిల్ స్ట్రీట్, కీజకుప్పం, అరక్కోణం-631 001, నం.4) శ్రీ పి. దశరథరామి రెడ్డి తండ్రి పి.పాపయ్య రెడ్డి, నం.10-8-276, ఆనం లలితా లేఅవుట్, ప్రకాశం రోడ్, నగరి, చిత్తూరు-517590 వారి నుండి 20.12.2023 నుండి ... 19.12.2023 నాటికి రూ.18,42,526/- (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభై రెండు వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు
(శ్రీ పి. దశరథరామి రెడ్డి తండ్రి పి. పాపయ్య రెడ్డికి చెందిన ఆస్తి)

(ఎ) సర్వే నం./ డోర్ నం.: నగరి గ్రామ పరిధులలోని సర్వే నం.140/2, ఇంటి నం.10-8-276, (బి) ప్లాట్ నం./ఫ్లాట్ నం.: ప్లాట్ నం.3, (సి) కొలతలు : ఆస్తి విస్తీర్ణ కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 30-00 అ.లు లేదా 9.10 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 40-00 అ.లు లేదా 12.20 మీటర్లు విస్తీర్ణం 1,200 చ.అ.లు లేదా 133 1/3 చ.గ.లు ఖాళీ స్థలం, (డి) ప్రదేశం/ల్యాండ్‌మార్క్/ఏరియా పేరు/మొహల్లా(అవసరమైతే స్పాట్‌కి చేరుకోవడానికి ఆస్తి యొక్క స్పష్టమైన ప్రదేశాన్ని ఇవ్వగలరు) చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, నగరి సబ్ జిల్లా, నగరి మండలం, ఇంతకు ముందు నగరి గ్రామపంచాయతీ ప్రస్తుతం నగరి మునిసిపాలిటీ నం.93, నగరి గ్రామ పరిధులు, ఎస్.నం.140/2లోని భూమి, మొత్తం విస్తీర్ణం 1.15 సెంట్ల భూమి, ఆనం లలితా అనే పేరు మరియు శైలితో ఉన్న లేఅవుట్, ఈ లేఅవుట్‌లో మొదటి వరుస, మొదటి స్ట్రీట్‌లో విస్తీర్ణం 1,200 చ.అ.లు, లేదా 133.1/3 చ.గజాలు ఖాళీ స్థలం ప్లాట్ నం.3, ప్రస్తుతం ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ వద్ద కలది, ఇంటి నం.10-8-276 ఆర్‌సిసి ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ 1,200 చ.అ.లు మొదటి అంతస్తు-1,200 చ.అ.లు, (ఇ) నగరం / జిల్లా : చిత్తూరు జిల్లా, (ఎఫ్) డాక్యుమెంట్ ప్రకారం సరిహద్దులు : తూర్పు: జె.సుబ్రమణ్యం నాయుడుకు చెందిన ఇల్లు, ప్లాట్ నం.2, పశ్చిమం: ప్లాట్ నం.4, ఉత్తరం: శ్రీ ఎస్‌కె ప్రసాదరావుకు చెందిన ప్లాట్ నం.16, దక్షిణం: స్ట్రీట్ (తూర్పు నుండి పశ్చిమం), అన్ని అనుబంధ భాగాలతో ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్‌తో అన్ని ఫిట్టింగ్స్ మరియు అమరికలతో కిటికీలు మరియు కిటికీల ఫ్రేమ్‌లతో అన్ని తలుపులు మరియు డోర్‌వేస్‌తో ఆర్‌సిసి రూఫ్ భవనం ఈ సరిహద్దులతో

రిజర్వు ధర: రూ. 40,00,000/-
(రూపాయలు నలభై లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
28-02-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిత్తూరు శాఖ, హైల్ ఖన్నా స్ట్రీట్, నాయుడు బిల్డింగ్, చిత్తూరు-517001. టెలిఫోన్‌నం.08572-220022, సెల్ నం.9390634373

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిత్తూరు శాఖ, హైల్ ఖన్నా స్ట్రీట్, నాయుడు బిల్డింగ్, చిత్తూరు-517001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు [illegible]

ప్రదేశం : కుంబకోణం, తేది : 21-12-2023

అధీకృత అధికారి

నమోదిత కార్యాలయము: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, సిఐఎన్ - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com



చిత్తూరులో మానవహారం

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిత్తూరు నగరం గాంధీ సర్కిల్ వద్ద గురువారం అన్ని విద్యాసంస్థలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువతీయువకులచే భారీఎత్తున మానవహారం నిర్వహించారు. ఓటు ప్రతిజ్ఞ అనంతరం ర్యాలీని కలెక్టరు షన్మోహన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించగా.. నాగయ్య కళాక్షేత్రం వరకు సాగింది.

- చిత్తూరు కలెక్టరేట్



స్వస్తిక్ గుర్తు ఆకారంలో..

కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు రైట్ టు ఓట్ అనే అక్షరాకృతిలోను, 'స్వస్తిక్' గుర్తు ఆకారంలో నిలబడ్డారు. ఓటుపై అవగాహన కల్పించారు.

- కుప్పం



ఓటు సద్వినియోగం చేసుకుంటాం

చేతిలో ఓటరు కార్డులు చూపుతూ.. ఓటుహక్కును సద్వినియోగం చేసుకుంటామని సదుంలో సంఘమిత్రలు పేర్కొన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా వీరు ప్రతిజ్ఞ చేశారు.

- సదుం

కాణిపాకంలో పున్నమి గరుడ సేవ



ఐరాల (కాణిపాకం), జనవరి 25: కాణిపాకంలోని వరదరాజస్వామి ఆలయంలో మంగళవారం పున్నమి గరుడ సేవ నిర్వహించారు. ఉదయం వరదరాజస్వామి మూల విరాట్‌కు అభిషేకంచేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజ, వ్రతాన్ని నిర్వహింపచేశారు. అనంతరం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఉంచి పురవీధులలో ఊరేగించారు. గరుడ వాహన ధారుడైన స్వామిని దర్శించుకోవడానికి వందలాదిగా భక్తులు కాణిపాకం తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు, ఏఈవోలు ఎస్వీకృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్లు కోదండపాణి, ఇన్‌స్పెక్టర్లు విష్ణుష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకంలో మూలవిరాట్ వెనుక

బంగారు తాపడం గోడ

ఆలయంలో బంగారు వాకిలి ఏర్పాటు ● ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం

ఐరాల(కాణిపాకం), జనవరి 25: కాణిపాకంలోని ప్రధాన ఆలయంలో మూల విరాట్ వెనుక భాగంలో బంగారు తాపడం గోడ ఏర్పాటుకు ధర్మకర్తల మండలి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. కాణిపాకంలోని సమావేశ మందిరంలో గురువారం బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ వివరాలను చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు వెల్లడించారు. రాగి రేకులకు బంగారు తాపడం ఏర్పాటు చేసి అమర్చి గోడను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయంలో బంగారు వాకిలి ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు వచ్చారన్నారు. దాతలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, ఈవో

ఐకారవి, గుత్తికొండశ్రీనివాస్, రామకృష్ణప్రసాద్ సహకారంతో బంగారు వాకిలి, వెండి వాకిలిని ఏప్రిల్ నెలలోపు అందుబాటుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. ప్రధాన ఆలయంలో అనుబంధంగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని రూ.1.10 కోట్లతో రాతి కట్టడం కట్టడానికి దాత అనిల్‌కుమార్ ముందుకొచ్చారన్నారు. లడ్డూ పోటు, అన్నదాన భవనం, ఆర్చిలను ఫిబ్రవరి 10లోపు తేది ఖరారు చేసి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు రవీంద్రుడు, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ,వెంకటరమణమ్మ,కొండయ్య, ఎక్స్ అఫిషియో మెంబరు సోమశేఖర్‌గురుకుల్, ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు ఎస్వీ.కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో 'ఉత్తమ' ఉద్యోగులకు అవార్డులు



కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న కార్వేటినగరం తహసీల్దారు రవికుమార్

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 25: ఎన్నికల విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పలువురికి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ షన్మోహన్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో బహూకరించారు. ఉత్తమ ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నగరి ఈఆర్వో ఎస్.సుజన, ఉత్తమ ఏఈఆర్వోగా కార్వేటినగరం తహసీల్దార్ డి.రవికుమార్, ఎలక్షన్ డీటీ ఎస్ఎం విజయకృష్ణ (జీడీనెల్లూరు) అవార్డులు స్వీకరించారు. ఉత్తమ బూత్‌లెవల్ ఆఫీసర్లుగా పవన్‌కుమార్ (పెనుమూరు), డి. విజయ్ (వీఆర్వో, చిత్తూరు), తులసీరామన్ (పంచాయతీ కార్యదర్శి, ఐరాల), టి.హిమవతి (మహిళా పోలీసు, పలమనేరు), విజయ్‌కుమార్ (ఇంజినీరింగ్ అసిస్టెంట్, కుప్పం).. ఉత్తమ డేటాఎంట్రీ ఆపరేటర్లుగా బి.నిజాం (కుప్పం), ఎస్.కవిత (జీడీనెల్లూరు), ఎస్.షాదిక్ (చిత్తూరు), కె.కందస్వామి (గంగవరం), కె.భార్గవి (చిత్తూరు), ఎస్‌ఏ రెహమాన్ (పలమనేరు) అవార్డులు అందుకున్నారు. ఏడుగురు కొత్త యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో డీఆర్వో రాజశేఖర్ వివిధ శాఖల సిబ్బందిచే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. జడ్పీసీఈవో ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా జడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి ప్రసంగించగా, సీనియర్ న్యాయమూర్తి ఐ. కరుణకుమార్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.57 కోట్లు

తిరుమల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి):తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.57 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం లెక్కించి గురువారం ఉదయం ప్రకటించింది. ఇక, బుధవారం 65,991 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 21,959 మంది తలనీలాలు సమర్పించారు.

అత్త, వదినపై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

చిత్తూరు, జనవరి 25: చిత్తూరు నగరం శంకరయ్యగుంటలో బుధవారం రాత్రి అత్త హురాన్, వదిన సల్మాపై కత్తితో దాడి చేసి గాయపరిచిన నూర్‌ను రెండో పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఉలసప్ప తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోండి

వెదురుకుప్పం, జనవరి 25: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో ఉండాలనుకునే ఆశావహులు దరఖాస్తు చేసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ గురువారం తెలిపారు. ఇప్పటికే విజయవాడలో దరఖాస్తులను తీసుకుంటున్నారన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో వెనకబడ్డాం

చిత్తూరు రూరల్, జనవరి 25: డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నూతన కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో వెనుకబడి ఉన్నామని డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి వైద్యాధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చిత్తూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 4,73,955 మంది ఆరోగ్యశ్రీ లబ్ధిదారులుంటే అందులో 3,08,544 ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయన్నారు. వీటిలోనూ కేవలం 2.23 లక్షల కార్డులు మాత్రమే పంపిణీ చేశామన్నారు. ఇది వైద్యాధికారుల పనితనానికి నిదర్శనమన్నారు. వచ్చిన ప్రతి కార్డును ఈ నెలఖరులోపు లబ్ధిదారులకు చేర్చి, ఆన్‌లైన్‌లో ఈకేవైసీ పూర్తి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. మార్చి 3వ తేదీ నుంచి జరిగే పల్స్‌పోలియో కార్యక్రమానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. డీఐవో రవిరాజు, ఆరోగ్యశ్రీ డీసీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో అత్తాకోడళ్ల మృతి



మృతులు లీలారాణి, విజయఅను (ఫైల్ ఫొటోలు)

పిచ్చాటూరు, జనవరి 25 : రోడ్డు ప్రమాదంలో అత్తాకోడళ్లు మృతి చెందడం బాధిత కుటుంబంతో పాటు పిచ్చాటూరు వాసులను విషాదానికిలోనుచేసింది. పిచ్చాటూరుకు చెందిన బుక్‌స్టోర్ యజమాని ఉమాశంకర్ గుప్త అలియాస్ శంకర్‌శెట్టి భార్య ఎ.లీలారాణి,చిన్న కుమారుడు వినోద్, కోడలు విజయ అను,మనవళ్ళతో కలసి గురువారం ఉదయం కంచి మీనాక్షి గుడికి వెళ్లారు.దర్శనానంతరం అక్కడినుంచి బెంగళూరుకు కారులో బయల్దేరారు. మార్గమధ్యంలోని రాయవేలూరుకు 10 కి.మీ ముందు కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో లీలారాణి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ మిగిలిన వారిని చికిత్స నిమిత్తం వేలూరు నరువ్వ ఆస్పత్రికి తరలించారు. విజయఅను ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.శంకర్‌శెట్టి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుండగా వినోద్‌కు చేయి విరిగినట్లు సమాచారం. పిల్లలు ఇద్దరూ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. పిచ్చాటూరులో సుమారు 40 ఏళ్లుగా బుక్‌స్టోర్ నడుపుతూ స్థానికంగా అందరికీ చిరపరిచితుడైన శంకర్‌శెట్టి కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల స్థానిక వ్యాపార సంఘం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

ఎన్‌ఆర్‌ఐ సలహాదారుకు పదవీ కాలం పొడిగింపు



జ్ఞానేంద్రరెడ్డి

వెదురుకుప్పం, జనవరి 25: ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్రుల (ఎన్‌ఆర్‌ఐ) సలహాదారు జ్ఞానేంద్రరెడ్డికి మరో ఏడాది పాటు పదవీ కాలం పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెనుమూరు మండలం గుంటిపల్లికి చెందిన చిత్తూరు ఈయన పదవీ కాలం ఫిబ్రవరి 9వ తేదీకి ముగియుంది. ఈ క్రమంలో ఆ తేదీ నుంచి పదవీ కాలం పొడిగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

30న ఆర్టీసీ కార్గోలో అన్ డెలివరీ పార్శిల్స్ వేలం

చిత్తూరు రూరల్, జనవరి 25: చిత్తూరులోని ఆర్టీసీ కార్గో పాయింట్‌లో గత సంవత్సరం సెప్టెంబరు 10 వరకు ఉన్న అన్ డెలివరీ పార్శిల్స్‌ను ఈ నెల 30వ తేదీన వేలం వేయనున్నట్లు కార్గో ఏటీఎం సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 16 వస్తువులను వేలం పాటలో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొని, పాడుకున్న వస్తువులకు అప్పటికప్పుడే నగదు చెల్లించి తీసుకోవచ్చునన్నారు. 30న ఉదయం 9 గంటలకు వేలం పాట మొదలవుతుందని ఆయన తెలిపారు.

భూ కబ్జాదారులపై ఉద్యమిద్దాం

బాధితులకు అండగా ఉందాం - అఖిలపక్షం తీర్మానం



అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఊకా విజయ్‌కుమార్

తిరుపతి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : తిరుపతిలో ఐదేళ్లుగా భూ కబ్జాలు ఎక్కువైపోయాయని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరింతగా భూబకాసురులు పేట్రేగిపోతున్నారని అఖిలపక్ష నేతలు అభిప్రాయపడ్డారు. బాధితులకు అండగా నిలవాలని తీర్మానం చేశారు. తిరుపతిలో భూకబ్జాలను అరికట్టేందుకు అఖిలపక్ష నాయకులతో కమిటీ ఏర్పాటైంది. జనసేన తిరుపతి ఇన్‌చార్జి కిరణ్ రాయల్ నేతృత్వంలో గురువారం ఓ హోటల్లో అఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీల నేతలు పాల్గొని ప్రసంగించారు. టీడీపీ నుంచి పాల్గొన్న ఊకా విజయకుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బాధితులు పోలీస్ స్టేషన్‌కో, రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు చేస్తుంటే కూర్చుని సెటిల్ చేసుకోండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నేత భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. పరిష్కారం చూపాల్సిన అధికారులు వైసీపీ నేతల తొత్తులుగా మారిపోయారని పేర్కొన్నారు. భూబాధితులకు అఖిలపక్షం అండగా ఉంటుందని చెప్పారు. కబ్జాదారులకు అం డగా ఉండే అధికారులు జైలుకెళ్లే ప్రమాదం ఉందని గ్రహించాలన్నారు. కిరణ్ రాయల్ మాట్లాడుతూ తిరుపతిలో వంద అంకణాలు కొనుగోలు చేసుకున్న వారు అక్కడే కాపలా కాసే పరిస్థితి వస్తోందన్నారు. భూమన అభినయ రెడ్డి కార్పొరేటర్లకు టార్గెట్ ఇచ్చినట్టుగా తెలుస్తోందని, ఎవరు ఎక్కువగా భూకబ్జాలు చేస్తే వారికి మార్కులు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీకి చెందిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా భూ కబ్జాలు ఆగడంలేదన్నారు. కబ్జాదారులను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయరెడ్డి ఉపేక్షించరని, వారి పేర్లు చెప్పుకుని దందాలు చేసే వారిపై అఖిలపక్షం చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ నేతలు పొనగంటి భాస్కర్, మునిసుబ్రమణ్యం, టీడీపీ నేత చినబాబు, జనసేన నేతలు రాజారెడ్డి, సుభాషిణి, నాగరాజు రాయల్, ఆప్ నేత నీరుగట్టు నగేష్, బాధితులు సంపూర్ణమ్మ, దొమ్మరాజు లక్ష్మమ్మ, సుమతి, విజయలక్ష్మి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గురుమూర్తికి ఆదిలోనే అసమ్మతి సెగ

● వైసీపీ మండల కన్వీనర్ రాకతో సమావేశాన్ని బహిష్కరించిన ఒక వర్గం ● పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో

బుచ్చినాయుడుకండ్రిగ/తిరుపతి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సత్యవేడు వైసీపీ ఇంచార్జిగా నియోజకవర్గంలో అడుగుపెట్టారో లేదో అసమ్మతి సెగ తాకింది. ఇటీవల సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా గురుమూర్తిని వైసీపీ అధిష్ఠానం నియమించిన సంగతి తెలిసిందే.రానున్న ఎన్నికల్లో సత్యవేడు నుంచీ పోటీ చేయనున్న నేపథ్యంలో పర్యటనలకు ఎంపీ గురుమూర్తి శ్రీకారం చుట్టారు. సత్యవేడు సెగ్మెంట్ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన శ్రేణులనూ ఈనెల 27న తిరుపతికి ఆహ్వానించి మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు.మంత్రి ద్వారా తనకు సహకరించి గెలుపుకోసం పనిచేయాలంటూ శ్రేణులకు దిశా నిర్దేశం చేయించేలా కార్యక్రమం రూపొందించుకున్నారు. అందులో భాగంగా మండలాల వారీగా ఆహ్వానించే పనిలో భాగంగా గురువారం బీఎన్ కండ్రిగకు వెళ్లారు. అక్కడ



అసమ్మతి నాయకులను సముదాయిస్తున్న ఎంపీ అనుచరులు

సమావేశానికి మండల కన్వీనర్ విద్యానాధరెడ్డి హాజరు కాలేదు. ఎమ్మెల్యే ఆదిమూలం అనుచరుడైన ఆయన రాకపోవడంతో ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం చొరవ తీసుకుని ఎంపీకి భారీసంఖ్యలో స్వాగతం పలికారు. అయితే సమావేశం ప్రారంభమయ్యే సమయంలో మండల కన్వీనర్‌ను కూడా ఆహ్వానిస్తే బాగుంటుందని కొందరు సూచించడంతో ఎంపీ కన్వీనర్ ఇంటికి వెళ్లి వెంట బెట్టుకుని తిరిగివచ్చారు. దీంతో అప్పటి వరకూ ఎంపీని నెత్తిన పెట్టుకున్న ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులు ఒక్కసారిగా రివర్స్ య్యారు. కన్వీనర్ సమావేశానికి రాకపోగా తామంతా ముందుండి స్వాగత సత్కారాలు చేస్తే సమావేశానికి రాని కన్వీనర్ ఇంటికి ఎంపీ వెళ్లి పిల్చుకురావడమేమిటని మండిపడ్డారు.సింగిల్‌విండో చైర్మన్ హరినాథరెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, గురునాథం, గురవయ్యలతో పాటుగా పదుల సంఖ్యలో నాయకులు, వారి అనుచరులు అక్కడినుంచి వెళ్ళిపోయారు. ఎంపీ అనుచరులు వచ్చి ఎంత సముదాయించినా సమావేశానికి రాకపోవడంతో అరగంట తరువాత కన్వీనర్‌తో కలసి వున్న కొద్దిమందితోనే ఎంపీ సమావేశం నిర్వహించి తిరుపతి మీటింగుకు రావాలని అభ్యర్థించి వెళ్ళిపోయారు.ఎంపీపీ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణా రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీరెడ్డి, వైసీపీ జిల్లా కార్మిక విభాగ అధ్యక్షుడు బీరేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

మండల పరిషత్ మీటింగ్ హాల్లో సమావేశమా?

ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రమే వేదిక కావాల్సిన బీఎన్ కండ్రిగ మండల పరిషత్ కార్యాలయ మీటింగు హాలు గురువారం వైసీపీ కార్యకర్తల సమావేశానికి వేదికగా మారింది.ఎంపీ గురుమూర్తి అక్కడ పార్టీ అభివృద్ధి, ఐక్యత గురించి ప్రసంగించారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికార పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం, ఎంపీడీవో సాయి లహరి కూడా ఈ సమావేశంలో పాల్గొనడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, SHAIK MOHAMMED ARSHAD ALI, S/o PATNUL KARIMULLA (Old Name), R/o. D.No.5-42-A-1, Apparao Thota, Madanapalle, Annamayya Dist., A.P., India, have changed my name as SHAIK MOHAMMAD ARSHAD, (New Name).
AJT - 6035

CHANGE OF NAME
I, M.Nageshwara Rao (Old Name) R/o D.No 2/90A, Main Road, Penumuru, Chittoor Dist-517 126, AP. I have changed my name to MORAM NAGESWARA RAO (New Name) S/o MORAM KRISHNAMURTHY.
AJT - 6034

PLOT FOR SALE
తిరుపతిలో ఇంటిలో వుంటూ ఇంటి పని, వంట పని చేయుటకు 45సం. లోపు ఆడమనిషి కావలెను. సంప్ర. : నాగిరెడ్డి - 9885791259.
AJT - 6036

CHANGE OF NAME
I,A.Mounica D/O Arcot Damu, R/o D.No 3/160/3A, Vaikuntapuram, MR.Palli, Tirupati Town and Dt. AP have Changed my name To MOUNICA VISHAL.
AJT - X

PLOT FOR SALE
తిరుచానూరు & తూకివాకం 150 Ft. రోడ్డుకి తుడా అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో రెసిడెన్షియల్ & కమర్షియల్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో అతి తక్కువ ధరకే డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 96664 32292
AJT - 6020

REAL ESTATE
తిరుపతి జిల్లా ప్రతి ఏరియా లో మీకు ఫ్లాట్స్ తీసి ఇవ్వబడును మరియు మీ ఫ్లాట్స్ అమ్మించబడును & అపార్ట్మెంట్స్ ఫ్లాట్స్, లాండ్స్, ఇల్లులు కూడా. Cont. 7997461827
AJT - 6021

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నచో మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్. పిక్సింగ్ చేయబడును.(ట్రైన్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 150698

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్‌లకు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి









వేడుకగా రామకృష్ణ తీర్థ ముక్కోటి

తిరుమల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : తిరుమల శేషాచల అడవుల్లోని రామకృష్ణ తీర్థ ముక్కోటిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఏటా పుష్యమాసం పౌర్ణమినాడు రామకృష్ణతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. రామకృష్ణ మహర్షి తపోబలంతో ఈ పుణ్యతీర్థాన్ని సృష్టించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. శ్రీవారి ఆలయం నుంచి అర్చక సిబ్బంది మంత్రోచ్చారణ చేసుకుంటూ ఊరేగింపుగా ఉదయం 10 గంటలకు తీర్థానికి చేరుకున్నారు. అక్కడ కొలువైఉన్న రామచంద్రమూర్తి, కృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, చందనం తదితర సుంగధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. భక్తులకు పాపవినాశనం డ్యాం వద్ద అన్నప్రసాదాలు అందజేశారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

కుప్పం, జనవరి 25: చిత్తూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వి.కేశవరాజు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. విజయవాడలోని ఆంధ్రరత్నా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఆయన, రాబోయే ఎన్నికల్లో తనకు పార్టీ తరఫున కుప్పం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం కల్పించాలని దరఖాస్తు సమర్పించారు.

ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటు



ప్రదర్శన చేస్తున్న కేఈసీ విద్యార్థులు

కుప్పం, జనవరి 25: ఓటు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమని బీసీఎన్ విద్యా సంస్థల ఛైర్మన్ బీసీ.నాగరాజ్ అన్నారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యపరచాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులు స్వస్తిక్ గుర్తు ఆకారంలో నిలబడి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేఈసీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.లోకేశ్, ఆర్ అండ్ బీ విభాగాధిపతి డాక్టర్ జీఎన్.కోదండరామయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మాధవన్, గంగాధరం, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఇంజినీరింగ్ కాలేజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజెస్ మేనేజి మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసోసి యేషన్ ఎన్నికల్లో తనమీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకు న్నందుకకు అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసి యేషన్‌లో 300లుపై చిలుకు ఇంజినీరింగ్ కళాశాలలు సభ్యత్వం కలిగి ఉన్నా యన్నారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి, విద్యార్థులకుక నాణ్యమైన బోధన అందించడంలో సోసియేషన్ సూచనలు, సలహాలు ఇస్తుందని చెప్పారు. అలాగే ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్య సమస్యలపై ప్రభుత్వంతో సమన్వయకర్తగా పనిచేస్తుందన్నారు.

ఘనంగా కల్యాణ వెంకన్న గరుడోత్సవం



బైరెడ్డిపల్లె, జనవరి 25 : మండలంలోని పట్నపల్లె కల్యా ణవెంకన్న ఆలయంలో గురువారం రాత్రి పౌర్ణమి గరుడోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణవెంకన్న ఉత్సవ మూర్తులకు విశేషాలం కరణ గావించి ప్రత్యేకపూజలు జరిపారు. అనం తరం గరుడవాహనంపై కొలువుదీర్చి మేళతాళాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మంగళ హారతులిచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బేలుపల్లెకు చెందిన వెంట్రామప్ప కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ఫిష్ మార్కెట్ ప్రారంభం

కుప్పం, జనవరి 25: కుప్పం పురపాలక సంఘం 12వ వార్డు పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఫిష్ మార్కెట్‌ను గురువారం ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్‌లు ప్రారంభించారు. ఈ మార్కెట్ కోసం నిర్మించిన 12 దుకాణాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హఫీజ్, వైసీపీ మండల కన్వీనర్ హెచ్.ఎం.మురుగేశ్, కౌన్సిలర్లు, మత్స్యకారులు పాల్గొన్నారు.

అందరి శ్రేయస్సు కోసం ముస్లింల ప్రార్థనలు



పుంగనూరు, జనవరి25: భక్తిశ్రద్ధలతో ముస్లింలు రెండవ రోజు అందరి శ్రేయస్సు కోసం తమ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గురువారం మండల పరిధిలోని రాంపల్లె సమీపంలో వద్ద ఇస్తిమాను ఘనంగా నిర్వహించారు. మతగురువులు మౌలానా ఫరూక్‌సాహెబ్, అక్బర్‌సాహెబ్, ముఫ్తిఅస్లాంసాహెబ్, ఎంఎస్.సర్దార్‌సాహెబ్‌లు ప్రార్థనలు నిర్వహించారు. ఖురాన్‌లోని సూక్తులను తెలియజేశారు. పేదలను ఆదరించాలని, దానధర్మాలు చేయాలని కోరారు. దీనివల్ల ఐశ్వర్యంతో ఆరోగ్యంగా జీవించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, మైనార్టీ నాయకులు షరీఫ్, అమ్ము, పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్ర క్రీడలు


క్రికెట్ విజేతలు

పుంగనూరు రూరల్, జనవరి25: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్ర క్రీడలు గురువారం హోరాహరీగా సాగాయి. నియోజకవర్గ స్థాయి క్రీడలను మండలంలోని ఏతూరు గ్రామ సమీపంలో క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహించారు. కబడ్డీలో పురుషుల విభాగంలో పుంగనూరు మొదటి స్థానం, చౌడేపల్లి ద్వితీయ స్థానం, సోమల తృతీయ స్థానంలో నిలిచాయి. మహిళ విభాగంలో సదుం మొదటి స్థానం, పుంగనూరు రెండవ స్థానం, పులిచెర్ల మూడవ స్థానం, ఖోఖో మహిళల విభాగంలో పుంగనూరు మొదటి స్థానం, రొంపిచెర్ల రెండవ స్థానం, చౌడేపల్లె మూడవ స్థానంలో నిలిచాయి. వాలీబాల్ పురుషుల విభాగంలో పుంగనూరు మొదటి స్థానం, రొంపిచెర్ల రెండవ స్థానం, సదుం మూడవ స్థానం, మహిళా విభాగంలో రొంపిచెర్ల మొదటిస్థానం, పుంగనూరు రెండవ స్థానం, చౌడేపల్లె మూడవ స్థానం, క్రికెట్ క్రీడలో మహిళా విభాగంలో రొంపిచెర్ల మొదటి స్థానం, పుంగనూరు రెండవ స్థానంలో నిలిచాయి. పురుషుల విభాగంలో రొంపిచెర్ల మండలం మొదటి స్థానం, పులిచెర్ల రెండవ స్థానంలో నిలచినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఏవో రాజేశ్వరి, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్యం, మాంసం దుకాణాల మూత

పలమనేరు, జనవరి25 : గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీ మున్సిపాలిటీ పరిధిలోని మద్యం, మాంసం దుకాణాలు, బార్‌లు మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆదేశించారు.

వలంటీరు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పలమనేరు, జనవరి25 : పలమనేరు మున్సిపాలిటీలో 19 వార్డు వలంటీరు పోస్టులు ఖాళీగా వున్నాయని అర్హులైన నిరుద్యోగులు ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కోరారు. దరఖాస్తులను ఫిబ్రవరి 1, 2 తేదీల్లో స్ర్కూటినీ, 5వతేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరి 6న నియామకపు ఉత్తర్వులు ఇస్తామన్నారు. 7న వారు విధుల్లో చేరాల్సి ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 1, 3, 5, 8 ,14, 19, 20, 21, 24 ,25 వార్డుల్లో ఒక్కొక్క వార్డు వలంటీరు పోస్టు, 9, 11, 12 వార్డుల్లో రెండు పోస్టులు, 18 వ వార్డులో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

టీడీపీ సీనియర్ నేత మృతి


అయ్యానాయక్ (ఫైల్ ఫొటో)

రామకుప్పం, జనవరి 25: రామకుప్పం మండలం ననియాలతాండాకు చెందిన టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజ నాయక్ తండ్రి, సీనియర్ నేత అయ్యానాయక్ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ గౌనివారిశ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి మునిరత్నం, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పట్రనారాయణాచారి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, మాజీ వైఎస్ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగుయువత మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, బీసీసెల్ జిల్లా కార్యదర్శి మనోహర్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి వెంకటరమణ తదితర నాయకులు నివాళులర్పిం చారు. గురువారం ఉదయం అయ్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంజునాథ్

రామకుప్పం, జనవరి 25: రామకుప్పం మండల కెంచనబల్ల పంచాయతీ కోటచేనుకు చెందిన వైసీపీ నేత మంజునాథ్‌ను పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమించారు. ఆ మేరకు గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ భరత్ గురువారం నియామకపత్రం అందించారు.

ఓటు విలువను తెలియజేయండి


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈవో, టీచర్లు

బైరెడ్డిపల్లె, జనవరి 25 : విద్యార్థులు ఓటు విలువను తల్లిదండ్రులకు, తెలిసినవారికి తెలియజేయాలని ఎంఈవోలు సాయిలీల, సుబ్రమణ్యం సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం బైరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల, జడ్పీఉన్నత పాఠశాలలో ఓటుహక్కు ప్రాధాన్యత గురించి వివరించి విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. అర్హులైన ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును విధిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

సదుం, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని ఎంఈవో శ్రీరాములు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, శ్రీనిధి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే ఓటు సద్వినియోగంపై ఏపీఎం హరిప్రసాద్ సంఘమిత్రలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మానవ హారం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుప్పస్వామి, ఎంపీడీవో విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎంఈఓ లీలారాణి, బీఎల్ఓలు, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ● పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయశేఖరం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కల్లూరు: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవోలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య తెలిపారు. పులిచెర్లలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండు కూడలిలో మానవహారం నిర్వహించారు.

చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి


బీసీ సదస్సులో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

కుప్పం రూరల్, జనవరి 25: బీసీల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎస్. మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఎన్.కొత్తపల్లెలో గురువారం టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తుల్లో ఉన్న బీసీలను పేదరికం నుంచి బయట పడేసి, వారి అభివృద్ధి కోసం ఆదరణ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. వివిధ బీసీ కార్పొరేషన్ల ద్వారా కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలను ఇచ్చి ఆర్థిక స్వావలంబన కలిగించారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీల ఆస్తులు ఆక్రమణలకు గురయ్యా యని, ఇదేమని ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు చేయడమేకాక అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేశారని అన్నారు. ఇటీవల గుడుపల్లె మండల పరిధిలో చంద్రబాబు స్థలం, నిధులు కేటాయించి 90 శాతం నిర్మాణం పూర్తి చేసిన వన్నె కుల క్షత్రియ భవనాన్ని తామే ఇచ్చినట్లు మంత్రి ప్రారంభించడాన్ని వారు తప్పుబట్టారు. పాత భవనాలకు రంగులు వేయడం తప్ప కుప్పంలో వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమీలేదని విమర్శించారు. ఈ వాస్తవాన్ని గుర్తించి బీసీలందరూ రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటేసి లక్ష మెజా రిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పం బీసీ సెల్ అధ్యక్షుడు మురళి, ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, తెలుగు యువత నాయకుడు మణి, నాయకులు చంద్రశేఖర్, రాజ్‌కుమార్, కాణిపాకం వెంకటేశ్, సత్యేంద్ర శేఖర్‌లతో పాటు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని గిరిప్రదక్షిణ


తిరువణ్ణామలై గిరి ప్రదక్షిణలో టీడీపీ నేతలు

రామకుప్పం, జనవరి 25: రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించి చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని రామకుప్పం మండల నేతలు గురువారం తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణ చేశారు. గిరిప్రదక్షిణ అనంతరం వారు అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్నారు. చంద్రబాబు సీఎం కావాలని, కుప్పం నియోజకవర్గంలో ఆయన లక్ష మెజారిటీతో ఘన విజయం సాధించాలని మొక్కుకున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గిరిదాసు, బీసీసెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మనోహర్, యూనిట్ ఇన్‌చార్జి గజేంద్ర, నేతలు మోహన్, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

రా.. కదలిరా సభను సక్సెస్ చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులురెడ్డి

కల్లూరు, జనవరి 25: పీలేరులో ఈ నెల 27న టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించే 'రా.. కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేద్దామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పులిచెర్ల మండలంలోని ఎల్లంకివారిపల్లి, పులిచెర్ల, కల్లూరులో గురువారం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రాబోవు 80 రోజులు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. మండలం నుంచి చంద్రబాబు సభకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామనాథం నాయుడు, ముల్లంగి వెంకటరమణ, సుబ్బారెడ్డి, ధనంజయనాయుడు, సురేంద్రనాయుడు, కుమార్‌రెడ్డి, గోపినాయుడు, నాగరాజనాయుడు, మురళీధర్ నాయుడు, నజీర్, పూలరమేష్, బండ్ల రమేష్, మోహన్, చెంగల్రాయనాయుడు, అన్నాస్వామి, దేవ, రామూర్తి, గుర్రప్ప, మోహన్ దాస్, నూర్‌భాషా, కరీముల్లా, సుబ్రమణ్యం, సుదర్శన్‌నాయుడు, మదన్‌మోహన్‌రెడ్డి, వెంకట్రామానాయుడు, నరేంద్రనాయుడు, బాబు, పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న తహశీల్దారు మురళి

రామకుప్పం, జనవరి 25: ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని రామకుప్పం తహసీల్దారు మురళి కోరారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో వివిధ శాఖల అధికారులు, బాలుర, బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి జాబితాలో పేర్లు గల్లంతైన వారు తిరిగి ఓటుహక్కు పొందేందుకు నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఎస్‌ఐ శివకుమార్, డీటీ దిలిప్‌కుమార్, ఎంఈఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ● శాంతిపురం పట్టణంతో బాటూ, రాళ్లబూదుగూరుల్లో అధికారులు, విద్యార్థులు ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. శాంతిపురంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో డీటీ కౌలేష్, ఆర్ఐ మధుసూదన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రా..కదలిరా సభను విజయవంతం చేద్దాం


సదుం నాయకులతో చల్లా రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల, జనవరి 25: పీలేరులో ఈ నెల 27 వ తేదీన జరగనున్న రా..కదలి రా.. సభను విజయవంతం చేయాలని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రొంపిచెర్లలోని తన ఇంటి వద్ద సదుం మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా పుంగనూరుకు ప్రసాద్‌నాయుడు, సోమల మండలానికి ప్రతాప్‌రెడ్డి, చౌడేపల్లికి చౌడప్ప, పుంగనూరు మున్సిపాలిటీకి ముని శేఖర్‌రాయల్, రొంపిచెర్లకు ఆనందయాదవ్, పులిచెర్లకు సుందర్‌నాయుడు, సదుముకు రాజయ్యను నియమిం చినట్లు వివరించారు. ఈ సమావేశంలో సదుం మండల అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, రాజారెడ్డి, సీతారాం, కేశవరెడ్డి, నారాయణ, మహేష్‌రెడ్డి, పరందామ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: ఈ నెల 27న పీలేరు- మదనపల్లె మార్గంలో వేపులబైలు వద్ద టీడీపీ నిర్వహించే రా... కదలిరా... సభను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు ఆసూరిబాలాజీ, సుహేల్ బాషా, గాజుల రమణలు గురువారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. నియోజకర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఓటు ఎంతో విలువైంది


ప్రమాణం చేయిస్తున్న ఎంఈవో

రొంపిచెర్ల, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది అని ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బాలుర ఉన్నత పాఠ శాలలో ఎంఈవో మాట్లాడుతూ భవిష్యత్‌ను నిర్ణయించేది ఓటు హక్కేనని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా చండీహోమం



చౌడేపల్లె, జనవరి25: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రీతికరమైన చండీహోమాన్ని శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు. గురువారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆశీర్వద మండపంలో కలశ స్థాపన చేసి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి మూలమంత్రాన్ని భక్తులచే పఠింపజేసి, సహస్ర కుంకుమార్చన చేయించారు. అనంతరం చండీహోమాన్ని భక్తులచే ఆచరింపజేశారు. అధికసంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రమౌళి, భక్తులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

చౌడేపల్లె, జనవరి 25: టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా కార్యదర్శి చౌడప్ప పిలుపునిచ్చారు. గురువారం ఆయన చౌడేపల్లెలో టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 27న పీలేరులో జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయకొండ సుబ్బు, మునెంకటప్ప, రమణ, గని, హరిప్రసాద్, కార్తీక్, విజయ భాస్కర్ రెడ్డి, బాబునాయుడు, మునివెంకటరమణ, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమల సబ్‌స్టేషన్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం

సోమల, జనవరి 25: సోమల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ట్రాన్స్‌కోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, వారి కుటుంబసభ్యులకు వైద్యనిపుణులు పి.షౌకత్ అలీ, కే.గిరిబాబు, ఆర్.శ్రావణి కంటి పరీక్షలు జరిపారు. ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ చిన్నప్పరెడ్డి, బాబు, జ్యోతీశ్వరరెడ్డి, కేశవరెడ్డి, మురళీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం

సోమల, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సోమల బస్టాండ్‌లో వెలుగు మహిళలు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై ప్రిన్సిపాల్ గంగాధరంనాయుడు అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ జరిపారు. సచివాలయాల పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కందూరు సచివాలయంలో ముగ్గుల పోటీల విజేతలకు ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచు బాషా మసూద్ బహుమతులు అందజేశారు.

రేపు ఉచితకంటి వైద్య శిబిరం

పుంగనూరు రూరల్, జనవరి25: విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు చెంగారెడ్డి, మునిస్వామి మొదలియార్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ చెన్నైకి చెందిన శంకర్‌నేత్రాలయం వైద్యసిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులకు ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం


బస్టాండులో మానవహారం

చౌడేపల్లె, జనవరి25: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక బస్టాండులో మానవహారం చేపట్టారు. ఓటు ప్రాముఖ్యతను వివరించారు. డీటీ మాధవి, ఎంఈవో కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి



పురవీధుల్లో ర్యాలీ చేస్తున్న మహిళలు

పుంగనూరు, జనవరి25: ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నపుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడినట్లు అవుతుందని మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళలతో కలసి పట్టణ పురవీధుల్లో అవగాహన ర్యాలీ చేశారు. స్థానిక బినార్లు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రలో భాలకు గురికాకుండా ఓటు వేస్తేనే మంచి సమాజం నిర్మితమవుతుందని తెలియజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీతారామ్, ఎంఈవోలు చంద్రశేఖర్, రెడ్డెన్నశెట్టి, ముడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

30 శాతం ఐఆర్ చెల్లించాలి : పెన్షనర్లు



కుప్పం, పలమనేరుల్లో ధర్నా చేస్తున్న పెన్షనర్లు

కుప్పం, జనవరి 25: నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోవడంతోపాటు 12వ పీఆర్సీ ఆలస్యం అయినందువల్ల తమకు వెంటనే 30 శాతం ఐఆర్ చెల్లించాలని పింఛనుదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ ప్రయోజనాల సాధన కోసం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుప్పం తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ డీఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ 2022 బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. 70, 75 సంవత్సరాలు దాటిన పెన్షనర్లకు ఇస్తున్న అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ 10 శాతం నుంచి 15 శాతం చేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఈహెచ్ఎస్ అమలయ్యేలా ఆదేశాలు ఇవ్వాలని, ప్రతి నెలా ఆలస్యం లేకుండా 1వ తేదీనే పెన్షన్ ఇవ్వాలని కోరారు. మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ పరిధి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సెల్వం, ప్రధాన కార్యదర్శి కె.గణేశ్ పిళ్లై పాల్గొన్నారు.

పలమనేరు: తమ సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలు చెల్లించాలన్నారు. ఆరోగ్యశ్రీని తక్కువ వ్యాధులకు పరిమితం చేయడం తగదన్నారు. అన్నిరకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని కోరారు. తక్షణమే 12వ పీఆర్సీకి కనీసం ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు ఆనంద బాబు వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ అధ్యక్షులు మనోహరరెడ్డి నాయకులు రత్నా రెడ్డి, సుబ్రమణ్యంపిళ్లై, నరసింహులు, క్రిష్ణమూర్తి, వెంకటక్రిష్ణ, విజయ కుమార్‌రెడ్డి, దవనముని, పొన్నుడి, విజయకుమార్, శేఖర్, కన్నయ్య, నాగభూషణం, పాపయ్య, మురలీధర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
Under Instruction From my Client M/s Shriram Finance Ltd, Kuppam Branch,I issue the following notice to the General public. My clients intends to grant loan to Sri A.S. Harikrishna S/o A Subramanyam, D.No 8-105,Maddiralla, V.Kota, Chittoor District, Andhra Pradesh.BY Keeping property Stands in his Smt A.Nagabhusanam w/o A.Subramanyam, Property Krishnapuram Gram Panchayat, V.Kota, Chittoor, Andhrapradesh. Morefully Describe here Under a security by way of Regd.Mortgage and as such if anybody have any clients charges, Mortgage, sale agreements, court attachments, court disputes etc ,over the schedule mentioned property.shall be informed to the address mentioned below with in 7 days from the date of notice. Otherwise later objections will not be binding on any claims in this regard.
SCHEDULE-: Chittoor Registration District - Palamaner Sub Registration District - Chittoor Zilla Parishath V.Kota Mandal and Mandal Praja Parishat - Krishnapuram Grama Panchayathi - Krishnapuram Revenue village - Katha No.619 Sy.No.627/A - Dry- Ac 0.40 cents. Boundaries: East : Land of Krishna Reddy, West: Own land of A. Nagabhushanam ; North Land of Ramesh; South: Own land of A.Nagabhushanam;
SHRI RAM CITY UNION FINANCE
Branch Manager, Kuppam, 8790510411
P.V.MADHUSUDHAN
Advocate&Notary, 9441391603

టీడీపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు



రా కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీనేతలు

చిత్తూరు, జనవరి 25: వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి తీరుతామని టీడీపీ, జనసేన నేతలు అన్నారు. గురువారం నగరంలోని 10, 15 డివిజన్లలోని కొంగారెడ్డిపల్లె, ప్రశాంత్‌నగర్‌లలో వార్డు ఇన్‌చార్జి శేషాద్రి నాయుడు, వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో గడప గడపకు 'రా.. కదలిరా' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు.అనంతరం టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి, కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చంద్రప్రకాష్, కఠారి హేమలత, గురుజాల జగన్మోహన్, కాజూరు బాలాజీ, డీకే బద్రినారాయణ, మోహన్ రాజ్, రాజేష్, రాకేష్, ఫిరోజ్ ఖాన్, సానికర్, సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రభుతేజ, జాఫర్, దుర్గాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి: థామస్



థామస్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

శ్రీరంగరాజపురం, జనవరి 25: జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ థామస్ ధ్వజమెత్తారు. గురువారం మండలంలోని పిళ్లారికుప్పంలో మండల టీడీపీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ, ఇంటింటికి మన థామస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిళ్లారికుప్పం మాజీ ఎంపీటీసీ శ్రీరాములురెడ్డి, పలువురు మహిళలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీహరిరెడ్డి, రాజశేఖర్ నాయుడు, సోమేశ్వర్ రెడ్డి, నీరంజన్‌రెడ్డి, దొడ్డ హేమాద్రి యాదవ్, కిశోర్, ప్రదీప్ యాదవ్ సంజీవి, వెంకటేష్ మందడి, అయ్యప్ప, మహబూబ్ బాషా, ఈశ్వర్, బాలాజీ నాయుడు, కుమార్, వెంకటేష్‌రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజల కష్టాలు తీరుతాయి: భానుప్రకాష్

నగరి, జనవరి 25: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రజల కష్టాలు తీరుతాయని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరి పట్టణ పరిధిలోని 25, 26 వార్డుల్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భానుప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ ఆరు హామీల గురించి ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగరి టీడీపీ నాయకులు రమేష్ బాబు, జ్యోతి నాయుడు, గుణశేఖర్, టీఎన్‌టీయూసీ బాలాజీ, అల్లిముత్తు, ఖాదర్‌భాయ్, నాగరాజు, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో తైమాస పూజలు, గిరి ప్రదక్షణ



కావళ్లను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న భక్తులు

చిత్తూరు కల్చరల్, జనవరి 25: భాద్రపద మాస పౌర్ణమి సందర్భంగా వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వార్లకు చిత్తూరు కాళభైరవ ట్రస్టు వ్యవస్థాపకులు టి. వెంకటేశన్ ఆధ్వర్యంలో భక్తులు గురువారం పూజలు చేశారు. స్థానిక కామాక్షి అంబికా సమేత అగస్తీశ్వరాలయంలో భక్తులు పాల కావళ్లకు పూజలు చేసి మార్కెట్ చౌక్, బజారువీధి, చర్చివీధి, హైరోడ్డు, రాజీవ్ గాంధీ రోడ్డు, గిరింపేట చౌడేశ్వరమ్మ ఆలయాల మీదుగా గిరింపేట వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర ఆలయానికి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం స్వామి అమ్మవార్లకు 108 మంది భక్తులు తీసుకువచ్చిన పాల కావళ్లతో అభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు గిరిప్రదక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అగస్తీశ్వరాలయ అర్చకులు శివకుమార్, పాలకమండలి చైర్మన్ శివప్రసాద్, చాణక్య రవి, ఈవోలు, భక్తులు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ఐరాల(కాణిపాకం), జనవరి 25: స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద ఉన్న గోసంరక్షణ ట్రస్టు నిర్వహణ కోసం గురవారం చిత్తూరుకు చెందిన నిహార్‌టేకన రూ.1,00,116 విరాళంగా అందించారు. విరాళ దాతను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఆలయ ఇన్‌స్పెక్టర్ బాబు స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే గోశాలకు చెన్నైకి చెందిన రామసుబ్బారెడ్డి ఆవు, దూడను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కోదండపాణి, గోశాల ఇన్‌చార్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిలేని వాతావరణంలో విద్యను అందించాలి

చిత్తూరు (సెంట్రల్), జనవరి 25: ఒత్తిడిలేని వాతావరణంలో విద్యను అందించాలని పీవీకేఎన్ ప్రిన్సిపాల్ జీవనజ్యోతి సూచించారు. ఏపీ కళాశాలల విద్యాశాఖ, మహాత్మాగాంధీ శాంతి సుస్థిరాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు చేపట్టిన శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువను పెంపొందించడంతో పాటు మానసిక, ఆత్మస్థైర్యాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సమన్వయకర్త జయచంద్రుడు,, జేకేసీ మెంటర్ నారాయణరావు, రీజనల్ పరిధిలోని కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలుగునాడు టీచర్ యూనియన్ డైరీ ఆవిష్కరణ

గంగాధరనెల్లూరు, జనవరి 25: తెలుగునాడు టీచర్ యూనియన్‌కు సంబంధించి డైరీ, క్యాలెండర్‌లను మండలంలోని నెల్లేపల్లె హైస్కూల్లో గురువారం హెచ్.ఎం సుబ్బరత్నమ్మతో కలిసి ఆ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యుగంధరాచ్చారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రాజమోహన్‌రెడ్డి, రవికుమార్, లత, వాణి, ఆషా, పద్మప్రియ, రజని, భానుప్రకాష్, వాసుదేవ నాయుడు, రాజేంద్రన్, పూజాలి, గాంధీ పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రాముడి కల్యాణోత్సవం

కార్వేటినగరం, జనవరి 25: కార్వేటినగరం వెలసియున్న కోదండ రామస్వామి ఆలయంలో స్వామివారికి కల్యాణోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ ఉత్సవాన్ని కనులారా వీక్షించారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రెండవ రోజుకు చేరిన నియోజకవర్గ స్థాయి పోటీలు

గంగాధరనెల్లూరు, జనవరి 25: గంగాధరనెల్లూరు హైస్కూల్లో గురువారం నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు రెండో రోజు కూడా నిర్వహించారు. బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్, వైస్ ఎంపీపీ హరిబాబు, సుబ్రమణ్యం, గంగయ్యయాదవ్ పాల్గొన్నారు.

గరుడ వాహనంపై నారాయణుడి వైభవం

గంగాధరనెల్లూరు, జనవరి 25: వేపంజేరిలో వెలసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం స్వామివారు గరుడ వాహనంపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. యుఎస్ఏకి చెందిన పంకజం రంగస్వామి, శేషాద్రి రంగస్వామి, తిరుపతికి చెందిన ఆలయట్రస్టీ కె.ఎస్.శ్రీధర్, సుమిత్రా శ్రీధర్‌లు ఉభయదారులుగా వ్యవహరించారు. మేనేజర్ నల్లా వెంకటేశులురెడ్డి, అర్చకులు విష్ణుస్వామి, గోవిందస్వామి, ద్వివేది, భక్తులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, జనవరి 25: ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచ్చార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సుదర్శన హోమం నిర్వహించి, భక్తులకు దర్శనం గావించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, మేళతాళాల నడుమ ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా విచ్చేసిన భక్తుల కాలక్షేపం నిమిత్తం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

గుడిపాల, జనవరి 25: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే... అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపుతానని చిత్తూరు వైసీపీ సమన్వయకర్త విజయానంద రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చీలాపల్లి పంచాయతీలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు సాయి, రజనీకాంత్, శరవణ, సెల్వం, యోవాన్, రవి, శింబు, బాబు, జారెట్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజకీయ పుట్టినిల్లు టీడీపీ

● జయహో బీసీ సభలో గాలి భానుప్రకాష్



గాలి భానుప్రకాష్‌ను గజమాలతో సన్మానిస్తున్న కార్యకర్తలు

విజయపురం, జనవరి 25: బీసీలకు రాజకీయ పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని నగరి నియోజకవర్గ ఇన్‌చార్జి గాలి భానుప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం పన్నూరు సబ్‌స్టేషన్‌లో మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలకు జగన్ చేస్తున్న ద్రోహంపై మూకుమ్మడి పోరాటం చేద్దామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌లో 10 శాతం రద్దు చేసినప్పుడే ఆయన ఎంత ద్రోహం చేశారో అర్థమౌతుందని విమర్శించారు. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మరమగ్గ కార్మికుల బతుకులు భారంగా మారాయని, టీడీపీ అధికారంలోకి వస్తే వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనుంజయయాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి స్వామినాథన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మెరుపుల మహేశ్‌బాబు తదితరులు ప్రసంగించారు. భానుప్రకాష్‌ను టీడీపీ కార్యకర్తలు గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమేశ్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నేతలు బాలసుబ్రహ్మణ్యంరాజు, గుణభూషణమ్మ, దశరథరాజు, సుధాకర్‌రాజు, గుణశేఖర్‌రెడ్డి, మురళి, శివలింగం, రవిచంద్రారెడ్డి, శరత్, దేవ, రాజేంద్రరాజు, జయరాజ్, సెల్వం, బాలాజీ నాయుడు, ధాము, ఆనంద నాయుడు, రఘుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే బడుగుల అభివృద్ధి

● పూతలపట్టు ఇన్‌చార్జి మురళీమోహన్



బీసీలకు అభివాదం చేస్తున్న మురళీమోహన్

పూతలపట్టు, జనవరి 25: టీడీపీ హయాంలోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. మండలంలోని ఎం. బండపల్లి గ్రామ సమీపాన ఉన్న ఓ కల్యాణ మండపంలో గురువారం మధ్యాహ్నం జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు, ప్రస్తుత జగన్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎంతమందికి లబ్ధి చేకూరిందో ధైర్యముంటే వైసీపీ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేయాలన్నారు. బండపల్లిగ్రామానికి చెందిన అరుణ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైకులు, కార్లతో ర్యాలీ జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మండల కన్వీనర్ దొరబాబు చౌదరి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నేత యువరాజు నాయుడు, అధికారప్రతినిధి గంగారపు గోపి, నాయకులు క్రిష్ణమూర్తి, పయణి, జయరామ్, వేణు, గుంటూరు మురళి, నిత్యానందం, పళణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుపై అవగాహన

నింద్ర, జనవరి 25: మండలంలోని ఇరుగువాయిలో రైతులకు ఆయిల్ ఫాం సాగుపై డీన్ శాస్త్రవేత్త రెడ్డిరామ్ అవగాహన కల్పించారు. గురువారం పొలాల్లో రైతులకు అయిల్ ఫాం మొక్కలను నాటి, సాగు చేసే మెలకువలపై అవగాహన కల్పించారు. రెడ్డిరామ్ మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంట వేయడం వలన కలిగే లాభాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 3 ఎఫ్ అయిల్ ఫాం కంపెనీ మేనేజర్ మునికృష్ణ, ఉద్యానవనశాఖాధికారి బాలాజీ లోకేష్, వ్యవసాయాధికారి తులసీరాం, గ్రామ ఉద్యాన సహాయకులు గాంధీ, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన ఉండాలి

పెనుమూరు, జనవరి 25: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన పులికల్లు, సామిరెడ్డిపల్లి సచివాలయాల్లో వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, ప్రజలకు కేంద్ర పథకాలపై వీడియో ద్వారా వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో రాజశేఖర్, గంగాధరనెల్లూరులో, వెదురుకుప్పంలో, తవణంపల్లెలో సీనియర్ సిటిజన్లను సత్కరిస్తున్న అధికారులు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనది

- డీఆర్వో రాజశేఖర్



నగరిలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ

చిత్తూరు (సెంట్రల్), జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని డీఆర్వో రాజశేఖర్ పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లా ట్రైనింగ్ సెంటర్‌లో ఓటు విలువను తెలిజేస్తూ మహిళా సంఘ సభ్యులు ముగ్గులు వేశారు. వీటిని తిలకించిన అనంతరం పీడీ తులసీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా సంఘాల సమావేశంలో డీఆర్వో మాట్లాడుతూ మన కోసం మన ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఉత్తమ ముగ్గులు వేసిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, యూత్ కోఆర్డినేటర్ ప్రదీప్, మహిళా సంఘాల సభ్యులు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: విద్యార్థులు, అధికారులు గంగాధరనెల్లూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సీనియర్ సిటిజన్లు రవీంద్రారెడ్డి, గోవిందరెడ్డి తదితరులను డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి భవాని సన్మానించారు. తహసీల్దార్ ఇన్బనాధన్, ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్, డిప్యూటీ తహసీల్దార్ తులసిరామ్, ఎంఈవో ఆంజనేయులు శెట్టి, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్: చిత్తూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏపీఎం విజయభాస్కర్ ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

గుడిపాల: నరహరిపేట హైస్కూల్, సీఎస్ఆర్ కళాశాల విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం నుంచి గుడిపాల క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, ఎంఈవోలు రామ్‌నాయక్, గణపతి, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, కిరణ్, సర్పంచ్ రజనీకాంత్, జనార్దన్, సాయి, శింబు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ బెన్నూరాజ్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎంఈవో అరుణాచాలంరెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నింద్ర: నింద్రలో విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దారు భగవతి, ఎంపీడీవో అరుణ, డీటీ నాగరాజు, ఎంఈవో శ్రీధర్ రాజు, ఏపీఎం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నగరి: నగరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

పెనుమూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పెనుమూరులో ర్యాలీ నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: డిగ్రీ కళాశాల నుంచి కార్వేటినగరం పురవీధుల్లో ఓటు హక్కుపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు బాలసుబ్రమణ్యం ఆచారి, సీఎస్.లత, సుబ్బారావు, కార్తీక్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ రవికుమార్, ఎంఈవో విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. వెదురుకుప్పంలో విద్యార్థులతో కలసి తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఉప తహసీల్దార్లు జయంత్‌కుమార్, కోమల, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు సన్మానించారు.

ఐరాల: ఐరాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ప్రిన్సిపాల్ రెడ్డిరామరాజు, హెచ్ఎం కోమల తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పూతలపట్టు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ సర్కిల్ వద్ద విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ విజయభాస్కర్, ఈఆర్వో శివయ్య, డీటీలు మహేశ్వరి, హిమగిరి, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సత్యనారాయణతో పాటు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదమరి: యాదమరిలో కళాశాల, పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. 14 కండ్రిగ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామ వీధుల్లో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సర్పంచ్ తబరస్, సెక్రటరీ సుందరేషన్, పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తవణంపల్లె: **స్థానిక పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ** సిబ్బంది తహసీల్దార్ కార్యాలయం నుంచి తవణంపల్లె బజారు వీధి వరకు ర్యాలీ నిర్వహించారు. టి.పుత్తూరు కూడలి వద్ద మానవహారం నిర్వహించి, పలువురు సీనియర్ సిటిజన్‌లను సన్మానించారు. తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్, డీటీ వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాలసముద్రం: తహసీల్దార్ కార్యాలయం నుంచి పాలసముద్రం వరకు అన్ని శాఖల అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో రామనాథ రెడ్డి, ఎస్ఐ ప్రసాద్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయపురం: విజయపురం, శ్రీహరిపురంతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. తహసీల్దార్ వెంకట్రాయలు, ఎంఈవో ఆంజనేయులు, హెచ్ఎం గోవిందస్వామి, శ్రీధర్‌రాజు, బాలసుబ్రహ్మణ్యం, బీఎల్వోలు, డీలర్లు, వీఈర్వోలు పాల్గొన్నారు.



కార్వేటినగరంలో, పూతలపట్టులో విద్యార్థుల మానవహారం

క్రీడలతో ఆరోగ్యం, ఉద్యోగావకాశాలు

గంగాధరనెల్లూరు, జనవరి 25: యువతకు ఆరోగ్యవంతమైన జీవితంతో పాటు ఉద్యోగావకాశాలు క్రీడలతోనే సాధ్యమని అంజుమన్ అబ్బాసియా కమిటీ అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ ప్రధానకార్యదర్శి ఎస్.హెచ్. నియాజ్‌అలీ అన్నారు. తూగుండ్రం పంచాయతీ ఆవలకొండలో మజ్లూమ్ మే కరబలా కమిటీ అధ్యక్షుడు రియాజ్‌అలీ, ప్రధానకార్యదర్శి నాజిమ్‌అలీ ఆధ్వర్యంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆవలకొండకు చెందిన కెప్టెన్ ఆదిల్ అబ్బాస్ టీమ్ విన్నర్స్‌గా రాణించగా, ట్రోఫీతో పాటు రూ.5వేలు నగదు, ఆవలకొండకు చెందిన రన్నర్స్‌గా రాణించిన కెప్టెన్ మహమ్మద్ టీమ్‌కు ట్రోఫీతో పాటు రూ.3వేలు నగదును నియాజ్‌అలీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మతగురువు మౌలానా అలీఅక్బర్, కోశాధికారి యగ్బాల్ హుస్సేన్, కార్యదర్శి రహమత్‌అలీ, సభ్యులు మెహిదిఅలీ, షాకీర్‌అలీ, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

కార్వేటినగరం, జనవరి 25: కార్వేటినగరం మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని స్థానిక సంపత్ ప్రైమరీ స్కూల్లో ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా గురవయ్యను ఎన్నుకున్నారు.

తహసీల్దార్‌కు ఉత్తమ ప్రశంసాపత్రం

కార్వేటినగరం, జనవరి 25: కార్వేటినగరం మండల తహసీల్దార్ రవికుమార్ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేత ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలో ఓటర్ల జాబితా సమోదు పరిశీలన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఏఈఆర్‌వోగా కలెక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మెమెంటోను తీసుకుంటున్న నగర కమిషనర్ అరుణ, ఉత్తమ డేటా ఎంట్రీ ఆపరేటర్ సాధిక్

బీసీలను నమ్మించి మోసం చేసిన జగన్

● టీడీపీ ఇన్‌చార్జి మురళీమోహన్

బంగారుపాళ్యం, జనవరి 25: ఒక్క ఛాన్స్ అంటూ బీసీ ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మురళీమోహన్ విమర్శించారు. గురువారం మండల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారుపాళ్యంలో బుధవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించగా, ఆ కార్యక్రమానికి బీసీలు భారీ ఎత్తున హాజరవ్వడంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి సునీల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి టీడీపీ నాయకులను విమర్శించడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వం బంగారుపాళ్యం మండలంలో బీసీలకు ఏమి చేసిందో ... బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జనార్దన్ గౌడ్, దొరబాబు చౌదరి, వి.జి. చంద్రశేఖర్, కవి, భాష్యం వంశీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్‌లో విజయం విద్యార్థుల సత్తా



టెక్ మహేంద్రకు ఎంపికైన విజయం విద్యార్థులు

చిత్తూరు (సెంట్రల్), జనవరి 25: ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో టెక్ మహేంద్ర స్థానిక విజయం సైన్స్, ఆర్ట్స్ కళాశాలలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. తమ కళాశాలకు చెందిన డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు 106 మంది ఉద్యోగాలకు ఎంపికై సత్తా చాటినట్లు కళాశాల అధినేత తేజోమూర్తి తెలిపారు. టైప్ స్కిల్లింగ్, గ్రూప్ డిస్కషన్, ఆపరేషన్స్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్‌లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. రూ.2.40 లక్షల వార్షిక వేతనం కింద ఉద్యోగాలకు ఎంపికైన వారిని యాజమాన్యం, అఫిటా ప్రతినిధి లక్ష్మిప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

అక్రమ మద్యం ధ్వంసం



బంగారుపాళ్యం, జనవరి 25: గత మూడేళ్లల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యంను గురువారం ఊటువంక సమీపంలో రోడ్డు రోలర్‌తో ఎస్ఈబీ కమిషనర్ బాబు శ్రీధర్, సీఐ నాగరాజురావు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఇందులో 33 కేసులకు సంబంధించి 3743 బాటిళ్లను ధ్వంసం చేశారు.

టీడీపీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి: వైసీపీ

బంగారుపాళ్యం, జనవరి 25: టీడీపీ నేతలు జయహో బీసీ సమావేశాలు ఏర్పాటు చేసి వైసీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి సునీల్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి రూ.20వేల కోట్లను కేటాయించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, డైరెక్టర్లు ఎల్లప్ప, అమరనాథ్ సురేంద్రబాబు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించండి

● పట్టాలిచ్చిన భూమిని ఓ వ్యక్తి ఆక్రమించాడని తహసీల్దార్‌కు ఎస్టీల ఫిర్యాదు

గుడిపాల, జనవరి 25: మండలంలోని నారగల్లు ఎస్టీ కాలనీలో తమకు ఇళ్ల పట్టాలుగా ఇచ్చిన భూమిని ఓ వ్యక్తి ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని, తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని గురువారం తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు పలువురు ఎస్టీలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెం. 499లో 545 ఎకరాల భూమి ఉందన్నారు. ప్రభుత్వం గతంలో ఈ భూమిలోనే తమకు పట్టాలిచ్చిందని, ఓ వ్యక్తి దౌర్జన్యంగా ఈ భూమిని ఆక్రమణ చేసుకున్నారన్నారు. తమకు ఇచ్చిన పట్టాలు కూడా ఇప్పుడు చెల్లవని, మీకు దిక్కున్న చోట చెప్పుకోమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి న్యాయం చేయాలని ఎస్టీ నాయకుడు రాము, వైసీపీ నాయకుడు శింబులు తహసీల్దార్‌ను కోరారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పీహెచ్‌సీకి రేడియంట్ హీట్ వార్మర్ వితరణ

పాలసముద్రం, జనవరి 25: పాలసముద్రం పీహెచ్‌సీకి బెంగళూరుకు చెందిన పద్మావతి వెంకటేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వినియోగించే రేడియంట్ హీట్ వార్మర్‌ను ట్రస్టు ప్రతినిధులు గురువారం వితరణ చేశారు. దీని విలువ రూ.70వేలు ఉంటుందన్నారు. డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ పుట్టిన శిశువులకు హీట్ వార్మర్ ఎంతో అవసరమని, దీనిని విరాళంగా ఇచ్చిన ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు సభ్యులు ఎం. సామిరాజు, సీహెచ్‌వో జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ మురళి, స్టాఫ్ నర్సు అరుణ తదితరులు పాల్గొన్నారు.

కొమరగుంటలో కుల గణన సర్వే

వెదురుకుప్పం, జనవరి 25: మండలంలోని కొమరగుంట గ్రామ సచివాలయ పరిధిలో కుల గణన సర్వే 84 శాతం పూర్తి చేసినట్లు డీడీవో కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు 84 శాతం ఇంటింటికీ వెళ్లి పూర్తి చేశామని చెప్పారు. గురువారం అయ్యన్నగారిపల్లెలో సర్వే నిర్వహించారు. ఆయన వెంట వలంటీరు జాన్సీ పాల్గొన్నారు.